# నినాదం
# తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
24 జులై 2025


## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ లారీ

**డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం**



**భీమదేవరపల్లి జూలై 23 (నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సులు టిప్పర్ లారీ ఢీకొన్న ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. మట్టిని తరలిస్తున్న లారీలతో ఈ మధ్యకాలంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ లారీలు పరిమితికి మించి లోడుతో అధిక వేగంతో వెళ్లడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన లారీల తీరు మారడం లేదని స్థానికంగా పలు విమర్శలు వస్తున్నాయి. బుధవారం ఉదయంజరిగిన ప్రమాదంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి శివారులో బుధవారం ఉదయం వరంగల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సిద్దిపేటకు వెళుతుండగా వెనుక నుండి అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న టిప్పర్లారని గమనించిన డ్రైవర్ బస్సును రోడ్డుకు ఎడవైపు బస్సు ను తిప్పి ఆపేందుకు ప్రయత్నం చేశాడు. కానీ వెనుక నుండి వస్తున్న లారీ డ్రైవర్ అధిక వేగంతో వచ్చి బస్సు వెనుక భాగంలో ఢీ కొట్టాడు. ఈ ఘటనలో డ్రైవర్ అప్రమత్తత వలన ఎటువంటి ప్రయాణికులకు ప్రమాదం జరగలేదు. బస్సుకు సుమారు 20వేల నష్టం జరిగిందని, బస్సు డ్రైవర్ దాసరి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## తహసీల్దార్‌కు యూఎస్పీసి వినతి పత్రం



**మల్లాపూర్, జులై 23 (నినాదం):**మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ రమేష్‌గౌడ్‌కు మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన పాఠశాలల విద్యా, ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యల పరిష్కరం కోరకు ఉద్యమంలో మొదటి దశలో భాగంగా తహసీల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రకాష్, టిఎస్ యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, టిఫిటి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్య రాజయ్య, యూటీఫ్ మండల అధ్యక్షులు బబ్బురి రాజేందర్, జంగా గంగాధర్, డిటిఎఫ్ మండల బాద్యులు ముజబీర్, మొలుగూరి నరేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం బాద్యులు జరుపుల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన**

## కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు



**మంథని జులై 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లిజిల్లా గ్రంథా లయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోట రాజబాబు కు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో మంథని కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. కిషన్ జీ మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడు ప్రజల ఆదరణ పొంది మహాదేవపూర్ సర్పంచ్ గా, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించిన గొప్ప నాయకుడు కోట రాజబాబు అన్నారు. మహదేవ్పూర్ మండల కేంద్రం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాజబాబు సేవల ను గుర్తించిన మంత్రి శ్రీధర్ బాబు ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.రాబోయే కాలంలో రాజబాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటు న్నామన్నారు. రాజబాబుకు ఈ పదవిని అప్పగించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, నాయకుడు భీముని లింగయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్, జూలై 23 (నినాదం):** పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీని వాస్ గౌడ్ నియమించామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ గౌడ్ పేర్కొ న్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామా నికి చెందిన పడాల శ్రీనివాస్ గౌడ్ ను మండల అధ్యక్షుడు ఆసరి రాజయ్య ఆదే శాల మేరకు నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ లను ఏకధాటిగా నడి పించడమే తన లక్ష్యమని అన్నారు. అలాగే తనపై నమ్మకంతో ఈ పదవి అప్ప జెప్పిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

## ఎల్కతుర్తిలో వ్యక్తి అదృశ్యం...

**కేస్ నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు**

**ఎల్కతుర్తి, జూలై23(నినాదం న్యూస్)** :వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఎల్కతుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన గోలి బిక్షపతి(59) ఆదివారం ఉదయం బయటకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపి వెళ్లిన వ్యక్తి రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇండ్లలో వెతకడంతో పాటు వేములవాడ, కొండగట్టు ప్రాంతాలలో వెతికిన బిక్షపతి ఆచూకీ దొరకపోవడంతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బిక్షపతి భార్య గోలి రజిత ఫిర్యాదు చేసిందని రజిత ఫిర్యాదుతో మిస్సింగ్ కేస్ నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు. బిక్షపతి ఇంటిలో నుండి వెళ్లేటప్పుడు గోధుమ రంగు షర్ట్, గోధుమ రంగు జీన్స్ పాయింట్ వేసుకున్నాడని ఎవరికైనా ఆచూకీ లభిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య శిభిరం



**మహాముత్తారం, జూలై 23(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య శిభిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహా ముత్తారం వైద్యురాలు దీప్తి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే ఆహారం తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రాజకుమారి , సూపర్వైజర్ హేమలత , హెల్త్ అసిస్టెంట్ రవీందర్ ,హెచ్ఎం స్వరూప ,ఉపాధ్యా యులు అంజయ్య ,దివ్య ,శేఖర్ ,రాజు ,విశ్వనాధం, శ్రీశైలం , రాజు ,మమత, జితేందర్ ,ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 23(నినాదం న్యూస్)** ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరుతూ విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతమైనదని పి డిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు గద్దం నాగరాజు, పి వై ఎల్ నాయకులు బండి రవి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఎంఈఓ, డీఓ ,పోస్టులను భర్తీ చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బంద్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు లెనిన్, మాధవ్ ,శ్రావణ్ ,శివ, జస్వంత్, వినయ్, సంతోష్, శివతేజ ,తదితరులు పాల్గొన్నారు.

## దొండపాడు వద్ద రోడ్డు ప్రమాదం..

## ఒకరికి తీవ్ర గాయాలు






**హుజూర్ నగర్,చింతలపాలెం జూలై 23 ( నినాదం )** చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామం సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం చిలుకూరు గ్రామానికి చెందిన కందుకూరి కోటేష్ (30) సుతారి పనికి వెళుతుండగా, దొండపాడు గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద జగ్గయ్యపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది ఈ ఘటనలో కోటేష్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై బాధితుడి కుటుంబ సభ్యులు చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**రికార్డుల తనిఖీ.. విద్యార్థినీలతో భోజనం చేసిన కలెక్టర్**







**వరంగల్ బ్యూరో (నినాదం):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి,పాఠశాల ప్రత్యేక అధికారి,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలి**

**హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 23 ( నినాదం ):** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ గరిడేపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రవేయిట్ విద్యా సంస్థలను బంద్ చేసినారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు 8,000 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు ఏళ్లు కావస్తున్న



ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థి యువజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యామరాపు వినోద్, షైక్ ఖాసీం, నవీన్, నాగరాజు, రమేష్, నందిపాటి సతీష్,మెండే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి:

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 23 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల మాత శిశు ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు . ఎం సి హెచ్ సిబ్బంది రోగుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన గదులను రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీకాంత్, గైన కాలజీ హెచ్ ఓ డి పద్మజ, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ రేణుక భాయ్, వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చీకట్లో మగ్గుతున్న మండల కేంద్రం

**వీధి దీపాలు పెట్టేవరకు అలాగే ఉండండి**

**గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యపు సమాధానం...?**



**మహాదేవపూర్,జులై 23,( నినాదం):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండల కేంద్రం లోని కొన్ని వార్డుల్లో వీధి దీపాలు లేక చీకట్లో మగ్గుతున్నాయి. అసలే వర్షాకాలం పురుగు పూసి రోడ్లపై ఎక్కడ తిరుగుతుందోనని గ్రామస్తులు ఆచి తూచి అడు గులు వేస్తూ రోడ్లపై నడుస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టిం చుకున్న పాపను పోవడం లేదు. ఈ విషయమై మండల కేంద్రంలోని పదవ వార్డులో ప్రభుత్వ పాఠశాల వెనుక వైపున ఉన్న వీధిలో ఒక్క వీధి దీపం లేక సుమారు 45 రోజులుగా అవార్డు ప్రజలు నాన అవస్థలు ఎదుర్కొంటున్నారు ఈవిషయమై గ్రామ కార్యదర్శి కి ఫోన్ చేసిన ఆ పని ఉన్నది ఈ పని ఉన్నది అంటూ కాలం వెళ్లదీస్తుందని ఆ వార్డు ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం వార్డ్ ప్రజలు గ్రామ కార్యదర్శి కి ఫోను చేయగా మీ దిక్కున చోట చెప్పుకోండి మేము వీధి దీపాలు పెట్టే వరకు మీరు చీకట్లోనే మగ్గాలని నిర్లక్ష్యపు సమాధానం చెప్పినట్లు అవార్డు ప్రజలు వాపోయారు. సమస్యను పరిష్కరించే దిశగా సమాధానం చెప్పాల్సిన కార్యదర్శి నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షాకాలంలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకొని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ఎడతెరిపిలేని వర్షం

**పొంగిన వాగులు, వంకలు**
**నీట మునిగిన పంటపొలాలు**
**ఎరుగుతున్న గోదావరి నీటి మట్టం**

**మంగపేట, జూలై 23 ( నినాదం ) :** మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ములుగు జిల్లా మంగపేట మండలంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో పంట పొలాలు నీట మునిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన మండలంలోని పలు చెరువులు నిండాయి. కమలాపురంలో ఎర్రవాగు, మంగపేటలో గౌరారం వాగు, రాజుపేటలో ముసలమ్మవాగు, కప్పవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బొమ్మాయిగూడెం కొత్తూరు మొట్లగూడెం మధ్య గౌరారం వాగు ఉధృతంగా



ప్రవహిస్తుండడంతో బొమ్మాయిగూడెంకు బాహ్య ప్రపంచానితో సంబంధాలు తెగిపోయాయి. శనిగకుంట గ్రామ సమీపంలోని కూడలి ఒర్రె ఉధృతి తీవ్రంగా పెరగడంతో బుధవారం ఉదయం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో కొన్ని ఇండ్లు కూలిపోగా, మరికొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలలో ఇండ్ల చుట్టూ వరద నీరు చేరింది. వరద నీటితో పాటు గోదావరి ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటితో గోదావరి నీటి మట్టం క్రమేపి పెరుగుతుంది. ఏటూరునాగారం - బూర్గంపహాడ్ రహదారి పై గంపోనిగూడెం గిరిజన పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కల్వర్ట్ గండిపడి రోడ్డు సగం తెగి పోయింది. వరద మరింత పెరిగితే ఈ రోడ్డు మార్గం పూర్తిగా బంద్ అవకాశం ఉంది. మండలం లోని లోతట్టు ప్రాంతాలను తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీ.వీ.ఆర్ సూరి, ఎంపీడీఓ భద్రు నాయక్ తదితరులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

## ఘనంగా యార్లగడ్డ శ్రీరాములు వర్ధంతి

**దమ్మపేట, జూలై 23(నినాదం):** దివంగత సిపిఐ పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు 32 వ వర్ధంతిని మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన సిద్ధాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతపట్టుకొని సమసమాజం కోసం కష్టజీవుల, పేద ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాట చేసిన యోధుడు కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు అన్నారు. ప్రతి ఒక్కరు అయన బాటలోనే నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలిచేటి ఉమాకాంత్, తంగెళ్లమూడి శివ కృష్ణ, బత్తుల సాయి, యార్లగడ్డ మణికంత, జాన్ బీ, నక్కా




నాగమణి, ఈశ్వరి, గాజుబోయిన కృష్ణవేణి, మేరుగు వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు .

## పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**



**మహాముత్తారం జూలై 23 (నినాదం):** ఈనెల 28 నుంచి మావోయిస్టుల వారోత్సవాల దృష్ట్యా పోలీస్ స్టేషన్ సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని కాటారం డిఎస్పి సూర్యనారాయణ సూచిం చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం పోలీస్ స్టేషన్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమై పలు సూచనలు సలహాలు చేశా రు. పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. మావోయిస్టుల కదలికల పైన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ మండలంలో ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని సూచించారు. ఎస్సై మహేందర్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

## సరిహద్దుల్లో అలర్ట్... పోలీసుల విస్తృత తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈనెల 28 నుంచి మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈక్రమంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాల సరిహద్దుతో పాటు చతిస్గడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా తీవ్రతరం చేశారు. అడుగడుగునా పోలీసులు వాహన తనిఖీలు నిర్వ హిస్తూ అనుమానితులను విచారిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతమైన మహాముత్తారం మండలం సరిహద్దు అటవీ గ్రామాల్లో ఎస్సై మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీ సులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఆస్తుల జప్తు

**భూ పరిహారం కేసులో జిల్లా కోర్టు ఉత్తర్వులు.**

**13 మంది రైతులకు రెండు కోట్ల 24 లక్షలు ఇవ్వాలని 2020లో తీర్పునిచ్చిన కోర్టు.**

**చెల్లింపు జాప్యంతో ఆస్తులు జప్తు చేస్తున్న కోర్టు సిబ్బంది**

**ఆసిఫాబాద్, జూలై 23(నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సివిల్ కోర్టు సంచల నిర్ణయం తీసుకుంది. రైతులకు రెండు కోట్ల 24 లక్షలు భూ పరిహారం చెల్లింపు జాప్యంతో వహించిన రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆస్తుల జప్తుకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వాంకిడి మండలం బాంబర గ్రామ శివారులోని పెవుట చెరువు నిర్మాణం కోసం 2012లో స్థానిక రైతులను 70 ఎకరాల భూమిని ప్రభుత్వం భూ సేకరించింది. రైతులకు ఎకరానికి 80 వేల చొప్పున పరిహారం అందించారు. అయితే మార్కెట్ ధర కంటే తక్కువగా భూ పరిహారం చెల్లించారని 13 మంది రైతులు 2013లో ఆసిఫాబాద్ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో వాదోపవాదాలు విన్న కోర్టు 2020లో బాధిత రైతులకు రెండు కోట్ల. 24 లక్షల. 58 వేల భూ పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. రైతులకు



పరిహారం చెల్లింపులో ప్రభుత్వం జాప్యం చేయడంతో ఆర్డీవో కార్యాలయం ఆస్తుల జప్తు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బుధవారం కోర్టు సిబ్బంది కార్యాలయంలోని సామాగ్రిని జప్తు చేశారు.

# ప్రజల కోసమే సిపిఐ పార్టీ పోరాటాలు...

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజాద్ పాషా**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ ప్రజల కోసం సమరశీల పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ అంజాద్ పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఐ పార్టీ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ములుగు మండలంలోని బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించి రైతన్ననికి సాగునీరు అందించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రంగయ చెరువు పైపులైను ద్వారా పత్తిపెల్లి దేవగిరిపట్నం అన్నం పెల్లి కాసిల్దేవ్పేట జంగాల పెల్లి తదితర గ్రామాలకు చెరువులకు సాగునీరు అందించాలన్నారు. లక్నవరం రామప్ప ముప్పు రైతులకు




నష్టపరిహారం చెల్లించాలన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నగూడెం నుండి కొత్తగూడెం మండలం కోటాయి రాంపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలన్నారు. అదే విధంగా ములుగు మండలంలోని కొత్తూరు నుండి పోట్లాపూర్ వరకు రోడ్డు నిర్మించాలన్నారు. పోట్లాపూర్ నుండి కోనాపూర్ వరకు పోట్లాపూర్ నుండి కొండాపూర్ వరకు నూతన రోడ్లు నిర్మించాలని. ఆయా తీర్మానాలను ఆమోదించడం మహాసభ జరిగిందన్నారు. భవిష్యత్తులో మహాసభ ఆమోదించిన తీర్మాలకు తీర్మానాల కోసం. రెండు లక్షల రుణమాఫీ అమలు కోసం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేవరకు సమరసిల పోరాటాలు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. మహాసభ అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. 14 మందితో ఏకగ్రీవంగా. కమిటీ కార్యదర్శిగా ముత్యాల రాజు. మండల సహాయ కార్యదర్శిగా బోడ రమేష్. కమిటీ సభ్యులుగా. మంగిడి కృష్ణ. మామిడి నటరాజ్. ఈసమ్ మహేందర్. భూక్యా. పరం సింగ్. మర్రి స్వామి. బుడుమే సదయ్య. వినోద్. శ్రీను. సనుప సుభద్ర. చీడం లక్ష్మి. గుంజ శ్రీనివాస్. వాసం రమేష్. తదితరులను ఎన్నుకున్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ బృందాల సర్వే

**జిల్లా అదనపు కలక్టర్ సంపత్‌రావు**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగ జిల్లాలోని 20 గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కేంద్ర బృంధం సర్వే ప్రారంభం అవుతుందనీ అదనపు కలెక్టర్ సంపత్ రావు తెలిపారు. స్వచ్ఛా సర్వేక్షణ్ ప్రత్యేక ఆప్ ద్వారా సర్వే నిర్వహించి ఉత్తమ గ్రామ పంచాయితీలకు పురస్కారాలు అందించనున్నారని, ములుగు జిల్లా వ్యాప్తంగా 10 మండలాలు, 171 గ్రామపంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఎంపిక చేసిన 20 గ్రామాలలో, కేంద్రం ఎంపిక చేసిన 16 ఇళ్ళ లో సర్వే నిర్వహించనున్నారని, అందులో ప్రత్యేకంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, తడి, పొడి చెత్త నిర్వహణ, గ్రామపంచాయితీలలో సానిటేషన్, పరిశుభ్రత తదితర అంశాలను సర్వే చేయనున్నారని అన్నారు.గ్రామ పంచాయితీ భవనం, పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తదితర గ్రామపంచాయితీ అసెట్స్‌ని తనిఖీ నిర్వహించనున్నారని అన్నారు. కాగా కేంద్రప్రభుత్వ ఏఎంఎస్ బృందం మర్యాద పూర్వకంగా అడిషనల్ కలెక్టర్ ను కలిసి సర్వే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం మధు, రాకేష్, రాజు వెంకటనారాయణ, ఎస్‌బీఎం కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
24 జులై
2025


# ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు

**సంరక్షణ చర్యలపై తహాసీల్దారులకు ఆదేశాలు**
**స్లమ్స్‌ల అభివృద్ధి కోసం అవసరమైన నివేదిక కోరిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,(నినాదం):** జిల్లాలో తమ తమ మండల ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలోని స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారిని గుర్తించి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు తహాసీల్దార్లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదని తహాసీల్దార్లను ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడాల, భూదాన్ ల్యాండ్ లను గుర్తించి లిస్టు పంపాలని తహాసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సూచనలు చేశారు. స్లమ్స్ ను అభివృద్ధి చేయాలని అక్కడ అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో కేటాయించిన లబ్దిదారులే ఉంటున్నారా, లబ్దిదారులు కాకుండా వేరే వాళ్లు ఉంటున్నారా, కేటాయించిన ఇళ్లను అద్దెకు ఇచ్చినారా అనే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని, అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఒక బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు పంపాలన్నారు. భూభారతి లో భాగం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షి నిర్వహించి ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి, వాటి తగు చర్యలు తీసుకోవాలని, అవసరవైన వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టరు ఆదేశించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యల పై కలెక్టరు మాట్లాడుతూ ఎక్కడ వర్షపు నీళ్లు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండే స్థలాలను గుర్తించి నిరంతరం మానిటర్ చేయాలన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించేలా చూడాలన్నారు. ఆర్బిఎస్కె బృందాలు హాస్టల్స్ ఇనిస్టిట్యూట్స్, స్కూలు వెళుతున్నారా అని తెలుసుకోవాలన్నారు. రేషన్ కార్డులు ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్న చోట డిఎస్ఓ తో సమన్వయం చేసుకుంటూ అవసరమైతే అదనపు లాగిన్ ఐడిలు తీసుకొని పెండింగ్ ను క్లియర్ చేయాలన్నారు. కొత్త మున్సిపాలిటీలలో ప్రజల అవసరాల నిమిత్తం ఏమైన ప్రతిపాదనలు ఉంటే తనకు నివేదికలు పంపాలననారు. నీర్ణీత ప్రొఫార్మాలలో కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను పొందుపస్తూ లిస్టులను తనకు పంపాలన్నారు. భారీ వర్షాల సందర్భంగా స్కూల్స్, గ్రామ పంచాయతీలు, కాలేజీలు, మండల భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, నిర్మాణాలను ముందుగా గుర్తించి అక్కడ ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో మిడ్ డే మీల్స్, వంట సామాగ్రిని తరచుగా పరిశీలించాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, ఏలాంటి సమస్యలు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, లా ఆఫీసర్ చంద్రావతి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బోనాల పండుగకు భారీగా ఏర్పాట్లు

**ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల నిధుల మంజూరు, ఏర్పాట్లను సమీక్షించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై23,(నినాదం):** ఉప్పల్ బోనాల పండుగ సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్లుగా చెప్పారు. ప్రతి ఆలయం వద్ద లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డిఈ వెనీల్ గౌడ్, డిఈ చందన, ఏఈ రాజ్ కుమార్, ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్,ఆలయ కమిటీ సభ్యులు, బిక్కుమాల అంజయ్య,గుప్తా, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్, తేల్కల మోహన్ రెడ్డి, గొరిగే ఐలయ్య, గుజ్జు భాస్కర్, ఎర్ర నరసింహ, లింగం పల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,శాగా శేఖర్, శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిల్లి కృష్ణ, మీనంపల్లి అండలు,మాశెట్టి రాఘవేంద్ర, అలుగుల అనిల్ కుమార్, మహంకాళి రాజు ముదిరాజ్,పూజారి హనుమంతు, అల్వాల్ భాస్కర్, వెంకటేష్ సెట్, మేనం పల్లి శ్రీశైలం, మేనంపల్లి సురేష్, బింగి దశరథ గౌడ్, మహంకాళి సాయిలు,కుశంగల సతీష్ ముదిరాజ్, సత్యనారాయణ, విజయ్ కుమార్, సతీష్ గౌడ్, నవీన్ గౌడ్, రంగుల శేఖర్,కావాలి రాము, స్వీట్ హౌస్ రాజు, గిరి ముదిరాజ్, కుమ్మరి సాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో
# విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**చేవెళ్ల జులై 23(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంధు విజవంతం అయింది. చేవెళ్ల మండలంలోని అంతారం, ఆలూర్, తంగడిపల్లి, మడికట్టు గ్రామాలలో మరియు చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించినట్లు వామపక్ష, పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, పాండు, అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాం త్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్నా భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు, నాయకులు, న్యాలట అశోక్, పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు,
# అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

**శాసనసభ్యులు కాలే యాదయ్య.**

**చేవెళ్ల,జులై 23 (నినాదం):** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలిగంటి మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... రేషన్ కార్డులు కొరకు ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూశారని, రేషన్ కార్డులను ప్రజలకు అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రేషన్ కార్డులు జారీ నిరంతరం అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు రూ. 11 లక్షల 3,500 చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ హిమబిందు, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎచ్ఏఎల్ కాలనీలో నూతన బస్ షెల్టర్‌ను
# ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఏఎల్ కాలనీలో కీ"శే దుందుముల్ల రాధమ్మ, లక్ష్మి నారాయణ రెడ్డి, దుందుముల్ల వెంకట రంగా రెడ్డిల జ్ఞాపకర్థం దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ షెల్టర్ ను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎచ్ఏఎల్ కాలనీవాసులకు, వృద్ధులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో ఈ నూతన బస్ షెల్టర్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డి ని శాలువాతో సత్కారించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇంద్రసేన గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీరాములు,యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, ఏశ్వంత్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి డివిజన్‌లో పలు అభివృద్ధి
# పనులకు నిధులు ఇవ్వండి

**కార్పొరేటర్ శ్రావణ**



**అల్వాల్, జులై 23 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజ్గిరి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కర్ణన్ వినతి పత్రం అందజేయడం జరిగింది.ముక్యంగా విష్ణుపూరి ఎక్సటెన్షన్ వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కగా నాలా, పంచమి హొటల్ నుండి బజరంగ్ చౌరస్తా వరకు సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్, బలరాం నగర్ లో పైప్ లైన్, సీసీ రోడ్డు తదితర పనులకు నిధులు చెయ్యాలని కోరినట్లు ఆయన తెలిపారు. కమీసినర్ కర్ణన్ జోనలా కమీసినర్ రవికిరణ్ గారికి ఫోన్ చేసి వెంటనే మంజూరు చెయ్యాలని ఆదేశాలు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం చెంపా పేట్ కార్పొరేటర్ వంగ మధు, అంబర్పేట్ కార్పొరేటర్ యకరా అమృత పాల్గొన్నారు.

## విద్యా హక్కుల కోసం చేపట్టిన
# ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం

**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం న్యూస్) :** జూలై 23న ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యలపై వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ విజయ వంతంగా నిర్వహించ బడింది. ఈ బంద్ కు కుత్బుల్లా పూర్ మండల ఎస్ ఎఫ్ ఐ నాయ కులు నాయకత్వం వహించారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై స్పందన లేకపోవడంతో ఈ బంద్ నిర్వహించామని వారు తెలిపారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెస్ చార్జీలు, కాస్మెటిక్స్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో కలిసి పలు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తూ మౌనంగా ఉండటం దురదృష్టకర మని మండల నాయకులు అన్నారు. విద్యా హక్కులను సమర్థ వంతంగా సాధించుకునే దిశగా ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమం చేపడతామని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ స్పష్టం చేసింది.ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రెహాన్, చరణ్ సహాయ కార్యదర్శులు మణిదీప్, నందు, వాసిస్ట్ మండల కమిటీ సభ్యులు రహమత్,అర్షద్ ప్రభు రాజ్,నాగ చైతన్య తదితరులు పాల్గొనారు.




## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమానికి
# నిరంతరం కృషిచేస్తా

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంగా నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నానని ఎమ్మెల్యే వివరించారు.

# జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నా భోజనం అమలు చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**



**కొడంగల్, జులై 23 (నినాదం) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నా భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంద్ సంపూర్ణంగా జరిగిందనీ, సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలని,. గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలనీ,. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు.కొడంగల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎన్ ఈ పి-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పధించకుంటే ఎస్ ఎఫ్ ఐ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ జన్మదిన వేడుకలకు వేలాదిగా తరలిరండి

**జేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్**



**జవహర్ నగర్ జులై 23 (నినాదం):** ఈనెల 24వ తేదీన బి ఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జవహర్ నగర్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం జరిగే జన్మదిన వేడుకలకు వేలాదిగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని జవహర్ నగర్ మున్సి పల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో గురువారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగే కేటీఆర్ జన్మదిన వేడుకలకు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ ముఖ్యంగా మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, జిల్లా నాయకులు, మెయిన్ కమిటీ సభ్యులు ,అనుబంధ కమిటీలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళ, యూత్, బి ఆర్ఎస్వి డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి కేటీఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

# డ్యూటీకి వెళ్తున్నానని చెప్పిన యువకుడు అదృశ్యం

**పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి**



**జవహర్ నగర్ జులై 23 (నినాదం):** డ్యూటీకి వెళ్తున్నానని ఇంటిలో చెప్పి బయటికి వెళ్లిన వ్యక్తి అదృష్టమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో షేక్ బషీర్ అహ్మద్, సబిహ దంపతులు తమ కుమారుడు మహమ్మద్ ఇంతియాజ్ పాషా(25) తో నివాసముంటున్నారు. ఈనెల 16వ తేదీన మధ్యాహ్నాం 3 గంటలకు తన పెద్ద కుమారుడు మహమ్మద్ ఇంతియాజ్ పాషా బ్యాంకు పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తల్లి సబిహ జవహర్ నగర స్టేషన్లో లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం
# అందేలా పటిష్ట చర్యలు

### వారానికి ఒకసారి సంక్షేమ హాస్టళ్ళ తనిఖీకి ఆదేశాలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జూలై 23(నినాదం):** ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థిని విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/టెక్నాలజీస్. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్లు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజనం, వసతి పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా కేటాయించామన్నారు. ప్రత్యేక అధికారులు, వారి పరిధిలోని సంక్షేమ హాస్టళ్లలో ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడి ప్రాంగణంలో పాటిస్తున్న పారిశుద్ధ్య చర్యలు, పిల్లలకు వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యత, గ్రాసరీస్ సరఫరా, వంట ప్రదేశం పరిసరాలు, కిచెన్ రూమ్ లో పరిశుభ్రత, మెనూ ఎలా పాటిస్తున్నారో వంటి పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వ నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాగారం టైలర్స్ కాలనీ సమస్యలు

### పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** నాగారం టైలర్స్ కాలనీలోని గత 20 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ టైలర్స్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలు లేని చోట రోడ్లు మురికి కాలువల నిర్మాణం జరుగుతున్నాయని, ప్రజలు ఉన్నచోట మురికి కాలువలు సిసి రోడ్‌లో నిర్మాణం జరగకపోవడం వల్ల మురికి నీళ్లు నిలువ ఉండడం వల్ల ఈగలో దోమలతో విష జ్వరాలు వచ్చి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అలాగే ఇండ్లలోకి పాములు, తేలు, విషపురుగులు రావడం వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని కాబట్టి ప్రజలు ఉన్నచోట ముందుగా మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో టైలర్స్ కాలనీలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లతా, జ్యోతి, భూలక్ష్మి, రుకుంబాయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



**మణుగూరు జూలై 23 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలను బుధవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని రేణుక చౌదరి అక్షర మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని వైభవంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి మాట్లాడుతూ మీనాక్షి నటరాజ్ ఏఐసిసి వివరాలు ఇన్చార్జిగా తెలంగాణకు రాష్ట్రానికి రావడం ఎంతో అదృష్టమని ఆయన కొనియాడారు. ఏసిసి లో ఉన్న ఆమె సమర్థవంతంగా పనిచేస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా వ్యవహారాలుగా ఇన్చార్జిగా పనిచేసిందని ఆమె సమర్థతను చూసే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రానికి వ్యవహారాల ఇన్చార్జిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఆమె నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉంటూ తనదైన శైలిలో పార్టీని కార్యకర్తలని క్రమశిక్షణగా నడిపించగలిగిన సమర్థత కలిగిన నాయకురాలని ఆయన పేర్కొన్నారు. ముక్కు సూటిగా వ్యవహరిస్తూ యదార్థంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తుందని ఆయన అన్నారు. పార్టీ నియమా వాళ్ళని వ్యతిరేకించిన వారిపై ఉక్కుపాదం మోపే స్వభావముగల మనిషి నటరాజునని అని పేర్కొన్నారు. ఆమె మృదువ స్వభావి లౌకికం తెలిసిపార్టీలో అవసరమైన సమయంలో చర్యలు తీసుకొనడంలో ఆమె కామేసాటిని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఏకతాటిపై నడిపించే సమర్థత గల నాయకురాలు నటరాజ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు షబానా రెడ్డి బోయిన రేణుక పూణెం సరోజినీ, సీనియర్ నాయకులు షరీఫ్, నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వంట మనిషి పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**కమలాపూర్ జులై 23 (నినాదం):** మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వంట చేయుటకు హెడ్ కుక్ ఖాళీగా ఉందని ఈ ఖాళీని కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడం జరుగుతుందని మండల విద్యా శాఖ అధికారి కె శ్రీధర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోస్టు కు మండలానికి చెందిన వారై వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు, 10 వ తరగతి ఉత్తీర్ణత సాదించి ఉండాలి,ఇంతకు ముందు పెద్ద గ్రూప్ లలో వంట వండిన అనుభవం ఉండాలన్నారు.నెలకు జీతం రూ. 9750 చెల్లిస్తారని తెలిపారు.దరఖాస్తు పారం (ఫోటో తో సహా), 10 వ తరగతి మెమో, ఆధార్ కార్డ్, నివాస ధృవీకరణ పత్రములు, ఏదైనా పెద్ద గ్రూప్ లలో వంట వండిన అనుభవ పత్రములు జతపరచాలన్నారు. ధరఖాస్తులు సమర్పించడానికి ఈ నెల 29 లోపు మండల వనరుల కేంద్రములో అందచేయాలని,పూర్తి వివరాలకు 9848768383 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జూలై 23 (నినాదం):** విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనేపై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**పీహెచ్సీ తనిఖీ..**

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్, ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనేపై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సి న ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాధులు. ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి



వైద్యులు డా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజల ప్రభుత్వం ఉండాలి**

జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు.పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608 కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి**

పిడుగు పడే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగుపాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు.పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టి ముడుచుకుని కూర్చోవాలన్నారు. మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు. ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు , నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

# పత్తి, మొక్కజొన్న పంటలకు అనుకూల వర్షం

### ఎరువులు వేయడానికి సిద్ధ పడుతున్న రైతులు

### వరి నాట్లు ఆలస్యమయ్యే పరిస్థితులు

**కమలాపూర్ జులై 23 (నినాదం):** మండలంలో సోమవారం నుండి కురుస్తున్న వర్షం పత్తి మొక్కజొన్న పంటలకు అనుకులంగా మారింది. ఈ వర్షం వల్ల పంటలకు ఎరువులు వేయడానికి అనువుగా మారుతుంది. నైరుతి రుతుపవనాలు మొదలైన నాటినుండి మండలంలో అధిక వర్షం పడిన దాఖలాలు లేవు .ఈ ఖరీఫ్ సీజన్ లో ఇప్పటివరకు తేలిక పాటి వర్షాలు పడుతూ మెట్ట పంటల సాగుకు అనుకూలంగా మారింది. ఎండాకాలం మే నెలలో వర్షాలు కురువడంతో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు దుక్కులు సిద్ధం చేసుకున్నారు.ఈ ఖరీఫ్ సీజన్ లో మండలంలోని పలు గ్రామాల్లో రైతులు జూన్ నెల మొదటి దశలో విత్తనాలు నాటారు. ఆ తరువాత వర్షాలు వెనక్కి వెళ్లాయి.కొందరు రైతులు పత్తి విత్తనాలు మొలకెత్తడానికి కూలీల సహాయంతో నీటిని అందించి వాటిని కాపాడే ప్రయత్నం చేశారు. మొదటిసారి విత్తనాలు మొలకెత్తని మరికొందరు రైతులు రెండో సారి విత్తనాలు నాటారు.ఈ జులై నెలలో అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు పత్తి మొక్కజొన్న పంటలకు అనుకూలంగా మారింది.ఈ రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు మొక్కజొన్న, పత్తి పంటలకు జీవం పోసినట్లైంది. దింతో పత్తి మొక్కజొన్న విత్తనాలు ముందుగా వేసిన రైతులు కలుపులు తీసుకొని పంట పెరుగుదలకు మొదటి దపా ఎరువులు వేసి రెండోసారి వేయడానికి సిద్ధమయ్యారు.కొంత వెనుక పంట



వేసిన రైతులు కలుపు తీసి ఎరువులు వేయడానికి సిద్ధ పడుతున్నారు. అదేవిదంగా మొదటిసారి ఎరువులు వేసిన పత్తి పంట ఏపుగా పెరుగుతోంది.ఆ రైతులు రెండోసారి ఎరువులు వేయడానికి సిద్ధపడుతున్నారు. కాని వరి పండించే రైతులకు నిరాశే నెలకొని ఉంది. మండలంలోని గ్రామాల్లో ఉన్న చెరువులలోకి నీరు చేరక పోవడంతో వరి నాట్లు మొదలు కాలేదు. నైరుతి రుతుపవనాలు మొదలైన నాటి నుండి భారీ వర్షాలు కురువక పోవడంతో చెరువులు కుంటలు నిండలేదు.బావుల ద్వారా నీటి అందించే సౌకర్యం,రైతులు అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాల వల్ల ఇప్పుడిప్పుడే అక్కడక్కడ వరినాట్లు మొదలుపెట్టారు.అయితే ఈ వర్షాలు మెట్ట పంటలకు అనుకులంగా ఉన్నాయని, వరి నాట్లు ఆలస్యంగా మొదలవుతు న్నాయని, భారీ వర్షాలు పడి చెరువులు కుంటలు నిండితేనే వరి నాట్లు ఊపందుకుంటాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భూ భారతి అర్జీలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి

### పర్యావరణ రక్షణ ప్రతిఒక్కరి భాధ్యత

### అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**కోదాడ,జూలై 23(నినాదం):** భూ భారతి ఆర్జీలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణ తో కలిసి అదనపు కలెక్టర్ పి రాంబాబు భూ భారతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. రెవిన్యూ సదస్సు లో 904 ధరఖాస్తులు వచ్చాయని, అందులో 196 సాధాబైనమా ధరఖాస్తులు ఉన్నాయని, 588 మందికి నోటీసులు ఇవ్వటం జరిగిందని అలాగే 16 మంది రైతుల భూ సమస్యలు పరిష్కరించటం జరిగిందని ఈ సందర్బంగా తహసీల్దార్ అదనపు కలెక్టర్ కి వివరించారు.వర్షాకాలం లో కోదాడ మున్సిపాల్టీ లో వరద ప్రభావిత



ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని ఖమ్మం రోడ్డు లో ఉన్న షిర్డీ సాయి నగర్ బ్రిడ్జి ని అధికారులతో కలిసి పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్ ఐ రాజేష్, భవాని, రాజయ్య, శ్రీకాంత్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**కమలాపూర్ జులై 23 (నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోడీ కానుకగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థు లకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా బుధవారం మండలంలోని భీంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 8 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణి చేశారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, భీంపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు వాసాల సత్యం, సులుగూరి శ్రీనివాస్ కురిమిళ్ళ సంతోష్, సీనియర్ నాయకులు ఎగ్గొజు శ్రీనివాస్, సముద్రాల మొగిలి, ఎలుగం రాజు, చింతల సుభాష్,పసుల సుభాష్, తోట రాంప్రసాద్ లు,పలువురు కార్యకర్తలు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం



**కోదాడ,జూలై 23(నినాదర్):**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమైందని వివిధ సంఘాల నాయకులు తెలిపారు.అనంతరం ఏఐవైఎఫ్,పివైఎల్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు నాయకులు మాట్లాడుతూ... ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్న పాలకులకు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో చేపూరి కొండలు, ధరావత్ రవి, తమ్మనబోయిన నరేష్, పులి రాఖీ, విష్ణు, వికాస్, మాదాసు చరణ్, సిహెచ్ అజయ్, చందు కుమార్, ఉమేష్,వికాస్, సంధ్య, స్వరూప, అఖిల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

### స్ఫూర్తిని నింపిన జిల్లా మహాసభలు

### శత వసంతాల ముగింపు సభకు

### భారీ ఏర్పాట్లు

### సిపిఐ జిల్లా కోశాధికారిగా కె. శ్రీనివాస్

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం,జులై 23(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమం అమలుకు నిరంతర పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలో నిర్ణయించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పాలక వర్గాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు మధిరలోని పోటు ప్రసాద్ నగర్ లో జరిగిన సిపిఐ మహాసభ వివరాలను వెల్లడించారు. కార్యదర్శి, సహాయ కార్యదర్శితో పాటు పార్టీ కోశాధికారిగా కార్యాలయ కార్యదర్శి కె.శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. 314 గ్రామశాఖలకు ప్రాతినిథ్యం వహిస్తూ 621 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఇందులో 72 మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని మొత్తం ప్రతినిధుల్లో 50 శాతానికి పైగా యువత ఉండటం కమ్యూనిస్టు ఉద్యమంలో యువత భాగస్వామ్యం పెరగడం శుభ సూచకమన్నారు. 91 మందితో కౌన్సిల్ను ఏకగ్రీవంగా ఎన్నుకుని పార్టీ ఐక్యతను దాటామని ఆయన



తెలిపారు.మహాసభలలో మొత్తం 38 తీర్మానాలను ఆమోదించామని ఆ తీర్మానాల అమలుకు పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం జరగడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని అదే సమయంలో భూములు కోల్పోతున్న రైతుల పరిహారం విషయంలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు మార్కెట్కు అనుగుణంగా భూములకు 2013 ఆర్ఆర్ చట్టం ప్రకారం ప్యాకెజీ ఇవ్వాలని లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూనే మిగిలిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించిందని ఇందు కొరకు పార్టీ నిర్ణయానికి అనుగుణంగా కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి లో తులం బంగారం, ఆసరా పింఛన్ రూ.4వేలకు పెంపు, రూ. 2,000 నెల నెల ఖాతాల్లో జమ చేసే పథకాలను అమలు చేయాలని ముఖ్యంగా రెండు లక్షల లోపు రుణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, రైతు భీమా, పంటల భీమా పథకాలను అమలు చేయాలని మహాసభ తీర్మానించింది. జిల్లాల విభజన తర్వాత అవశేష ఖమ్మం జిల్లా వ్యవసాయ ప్రధాన జిల్లాగా మారిందని ఇక్కడ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని మహాసభ డిమాండ్ చేసిందని పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ యువతను సమీకరించి పోరాట కార్యక్రమాన్ని చేపడతామని సురేష్ తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ డిమాండ్ చేయదంతో పాటు బిసిలకు 42 శాతం రిజర్వేషన్, వక్ఫ్ చట్ట సవరణ, ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాల పెంపు, కనీస వేతన చట్టం అమలు. 282 జీవో రద్దు తదితర విషయాలపై చర్చించి తీర్మానాలను చేయడం జరిగిందని మహాసభలో ఆమోదించిన తీర్మానాలకు అనుగుణంగా పోరాటం చేయటం జరుగుతుందన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని భవిష్యత్తులో జర్నలిస్టులు జరిపే ఆందోళనకు పూర్తి మద్దతు నివ్వాలని మహాసభలో తీర్మానించడం జరిగిందని సురేష్ తెలిపారు. సిపిఐ శత వసంత సంబరాల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో జరుగుతున్న బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుంచి లక్ష మందిని సమీకరించాలనే లక్ష్యాన్ని తీసుకున్నట్లు సురేష్ తెలిపారు. సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి మాట్లాడుతూ మహాసభలో తీసుకున్న కార్యాచరణకు అనుగుణంగా కార్యక్రమాలు తీసుకుని క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల కమలాకర్, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, జూలై 24, 2025

# అంగన్వాడీలో ఆట పాటలతో విద్యను బోధించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, (నినాదం):** జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆటపాటల ద్వారా స్వయంగా విద్యను బోధించారు. వారితో మమేకమై గేయాలు పాడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఎన్ఆర్సికి రిఫర్ చేయాలని ఆదేశించారు.ప్రాథమికోన్నత పాఠశాల సందర్శన చామనపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని పాఠశాలల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, మెలకువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యాశాఖ యాప్ లో ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తెలియజేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలోనూ బుధవారం బోధన అమలు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ రిజిస్టర్ లను పరిశీలించారు. అన్ని సౌకర్యాలు ఉనన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, మెడికల్ ఆఫీసర్ మనోహర్ పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి



**కరీంనగర్, జులై 23(నినాదం)**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం రోజున మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలత, కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తనిఖీలో భాగంగా కమీషనర్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.అనంతరం, కమీషనర్ మహిళా పోలీస్ స్టేషన్లోని షీ టీం కార్యాలయాన్ని సందర్శించి, వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. భరోసా సెంటర్ సభ్యులతో కూడా మాట్లాడి, ఇటీవల వారు సేవలు అందించిన కేసుల వివరాలను, అలాగే భూమిక ద్వారా బాధితులకు అందించే కౌన్సిలింగ్ వివరాలను తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీ ఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని ఈ సందర్భంగా నూతన కానిస్టేబుళ్లకు కమీషనర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటెనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన పోలీస్ కమీషనర్, ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలతతో పాటు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సైలు డి. మనీషా, సిహెచ్ రాజన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగిరవేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**భీమదేవరపల్లి జూలై 23 (నినాదం):** స్థానిక ఎన్నికల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేసి పార్టీ జెండా ఎగరవేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో బుధవారం రోజు బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజూ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు రాంగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై కొద్దికాలంలోనే ప్రజలలో వ్యతిరేకత మొదలైందని, బిఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. బిజెపి పార్టీకి గెలిచేఅవకాశాలు అత్యధికంగా ఉన్నానని కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేస్తే అన్ని స్థానాల్లో గెలిచి మండలం కేంద్రంలో బిజెపి జెండా ఎగరవేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండల అభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించారని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పృథ్వీరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, దొంగల కొమురయ్య, భద్రయ్య, అశోక్ రెడ్డి, సూర్య ప్రకాష్, కనకయ్య, దుర్గా సింగ్, రమేష్, సుధాకర్ రావు, సదానందం, మహిళ నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ముంపు ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్

# బృందాలతో పర్యటిస్తున్న ఎమ్మెల్యే



**మణుగూరు జూలై 23 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మంగళవారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో అతల కుతలం అయిపోయింది. మణుగూరులో అనుసంధానం చేస్తూ ప్రవహించే కోడిపుంజులు వాగు మట్టి వాగు కట్టేవారు ఉధృతంగా ప్రవహిస్తూ పొంగిపొర్లుతుంది. దీంతో మణుగూరులో సుందరయ్య నగర్ శేషగిరి నగరం బాపనుకుంటా శివలింగాపురం అశోక్ నగర్ గ్రామాల్లో వరద నీరు భారీగా వచ్చి చేరింది. పరిస్థితిని గమనించిన స్థానిక అధికారులు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎండిఓ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి సీఐ నాగబాబు రంగంలోకి దిగి బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరదనీరు గంట గంటకు పెరుగుతూ ఇళ్లలోకి వచ్చి చేరటంతో ప్రజలు ప్రాణాలు అరిచేతులు పెట్టుకున్న బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నారు. ముంపు గురైన ఇళ్ల వాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ముంపు కుగురైన ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే బృందాలు సంయుక్త ఆధ్వర్యంలో అంచనా వేస్తోంది సహాయ చర్యలు చేపడుతున్నారు. ఎటువంటి ప్రభుత్వ యంత్రాంగం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచినట్లు స్థానిక డిఎస్పీ రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలు ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని సింగరేణి ఓసి టు మట్టి గుట్ట నుంచి వచ్చే నీరును వేరే మార్గం ద్వారా తరలిస్తున్నామని సుందరయ్య గారు శేషగిరి నగరు శ్రీశ్రీ గారు వాసులు భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎక్కడ విపతి గారి పరిస్థితి ఉన్న వెంటనే ఎన్టీఆర్ బృందాలు పోలీసులు యుద్ధ ప్రాతిపదికపై సహాయం చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా శరత్ కుమార్ ఎంపిక

**కమలాపూర్ జులై 23 (నినాదం) :**విశాఖపట్నంలోని టాటా మెమోరియల్ సెంటర్ హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పింగిలి శరత్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సంస్థ భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ కింద పనిచేస్తుందని, దేశంలో క్యాన్సర్ సంరక్షణ, పరిశోధన, విద్యకు ప్రముఖ కేంద్రంగా పని చేస్తుందన్నారు.విద్యా నైపుణ్యం, వృత్తిపరమైన అనుభవాన్ని కలిగి ఉన్న శరత్ కుమార్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో మాస్టర్స్, వృక్షశాస్త్రంలో మాస్టర్స్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు.లైఫ్ సైన్సెస్ మీడియా కమ్యూనికేషన్స్ రెండింటిలోనూ తన నైపుణ్యాలనుఇనుమడింప చేస్తున్నారు. ఈ నియామకానికి ముందు శరత్ కుమార్ భారత ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ లో సీనియర్ నిపుణులుగా, కన్సల్టెంట్ గా పనిచేశారు.అదే విధంగా, వ్యవసాయంలో డిజిటల్ ఆవిష్కరణలు, కమ్యూనికేషన్ వ్యూహాలను ప్రోత్సహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.టాటా మెమోరియల్ సెంటర్‌లో శరత్ కుమార్ నియామకం ఆయన వృత్తిపరమైన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని,ఆయన నైపుణ్యం ఆసుపత్రి యొక్క ప్రజా నిశ్చితార్థం, రోగి కమ్యూనికేషన్ మీడియా సంబంధాలను మెరుగుపరుస్తుందన్నారు.ఈ సందర్భంగా టాటా మెమోరియల్ సెంటర్ అధ్యాపకులు,సిబ్బంది శరత్ కుమార్ను అభినందించారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ నేత దేశిని కోటి

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రోడ్లకు మహర్దశ



**జమ్మికుంట, జూలై 23 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 19 వ వార్డులో 5 లక్షల రూపాయల తో సి సి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అప్పటి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మా ప్రాంతం ప్రజల తరఫున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. చాలా కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ రోడ్డు వేయాలని మా దృష్టికి మా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ రోడ్డుతో ఈ ప్రాంతానికి చాలా సౌకర్యంగా ఉంటుందని మెయిన్ రోడ్డుకు దగ్గరగా ఉండడంతో ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ గాని కార్లు గాని ట్రాక్టర్లు గాని రావడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి . మాజీ కౌన్సిలర్లు ఎలగందుల శ్రీహరి. పిట్టల రమేష్. ఉడుత వెంకటేష్. సంకిస సురేష్. రాజ్ కుమార్. రామచంద్రం. శ్రీను.ఆడెపు రాయనర్స్. ఎండి ఖాదర్ . ఎండి రహీం.రాజ కొమురయ్య. చక్రపాణి ఇస్మాయిల్. జావిద్. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సమస్యల సాధనకు మూడు దశల ఉద్యమం**
**ఉద్యోగ సంఘాల పోరాటక్ కమిటీ**
**తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఉద్యోగులు**



**జమ్మికుంట, జూలై 23 (నినాదం):** దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు అనేకం పెండింగ్లో ఉన్నప్పటికి ప్రభుత్వము స్పందించకపోవడం వలన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు జే.ఏ.సీ గా ఏర్పడి ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన తిరిగి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఉపాధ్యాయులకు రావలసిన మెడికల్ బిల్లులు జిపిఎఫ్ బిల్లులు పెండింగ్లో ఉండి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వము పట్టించుకోకపోవడం శోచనీయమని వెంటనే పెండింగ్ బిల్లులు అన్నింటిని క్లియర్ చేయాలని కరీంనగర్ జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయుల పోరాట కమిటీ మూడు దశల పోరాటాన్ని చేపట్టిందని ఆగస్టు 23,24 తారీఖు లలో మండల తహసిల్దార్ లా ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం సమర్పించడం. ఆగస్టు 1 వ తారీఖున జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం. ఆగస్టు 23 న రాష్ట్రస్థాయిలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం కార్యక్రమాలను చేపట్టిన దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాలన్నీ ఈ ధర్నా లో పాల్గొంటూ మద్దతు తెలపాలని, సమస్యల పరిష్కారం కొరకు చేసే పోరాటంలో అందరూ పాల్గొనాలని, టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ ఉపాధ్యాయ మిత్రులను ఈ సందర్భంగా కోరారు. అందులో భాగంగా బుధవారం జమ్మికుంట మండల తాసిల్దార్ కు మెమొరండం సమర్పించిన ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి.డిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.వేణుమాధవ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ టి.పి.టి.ఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ టి. పి.టి.ఎఫ్ జమ్మికుంట మండల జనరల్ సెక్రెటరీ కుమారస్వామి పోతుల రాజయ్య జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఆకినపల్లి ప్రవీణ్



**జమ్మికుంట, జూలై 23 (నినాదం)** స్వేరోస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా హుజురాబాద్ మండలం చల్పూరు గ్రామానికి చెందిన ఆకినపల్లి ప్రవీణ్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరం,ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మ గౌరవం అనే అంశాలతో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కాకుండా దేశం నలుమూలల విస్తరిస్తూ అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని ఆత్మ గౌరవంతో బ్రతకాలి అని గొప్ప ఉద్దేశంతో స్వేరోస్ నెట్వర్క్ ను స్థాపించిన మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పిన మాటలని నిత్యం అనుసరిస్తూ ప్రతినిత్యం తన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ గ్రామాన ఎవరెవరికి ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకుంటూ ప్రతి సమస్యకి పరిష్కారం చూపిస్తున్న గొప్ప నెట్వర్క్ లో బుధవారంనిర్వహించిన జిల్లా కమిటీలో తనదైన శైలిలో స్వేరోస్ నెట్వర్క్ ని విస్తరిస్తున్న ఆకినపల్లి ప్రవీణ్ కి జిల్లా అధికార ప్రతినిధి గా నియమించారని ఆయన తెలిపారు . తనకు ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉంది అని కమిటీని ఏర్పాటు చేసిన స్వేరో రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు సీనియర్ స్వేరో నాయకులు ఎర్ర రాజు అన్నారు..స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షునిగా జెట్టిపల్లి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఆకినపల్లి ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యారంగ సమస్యలపై పోరుకు సిద్ధమవుతున్న టీచర్లు

## తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన ఉపాధ్యాయ సంఘ నాయకులు



**భీమదేవరపల్లి జూలై 23 (నినాదం):**

విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మండలంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆధ్వర్యంలో భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్ కు వినతి పత్రం ఇచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్ పి సి నాయకులు, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటానికి రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని అన్నారు. మొదటి దశలో తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి సమస్యల గురించి తెలియపరచడం, ఆగస్టు ఒకటి నుండి రెండవ దశలో జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, మూడవ దశలో ఆగస్టు 23న హైదరాబాదులో మహాధర్న నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం భీమదేవరపల్లి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలలో ముఖ్యంగా ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడడం, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బకాయిలు వెంటనే చెల్లించాలని కేజీ బివి మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయ సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేందర్, మండల అధ్యక్షుడు దాసరి రవీందర్, ప్రధాన కార్యదర్శి మాడుగుల నవీన్, డిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్ బిక్షపతి ప్రధాన కార్యదర్శి కాలేష్ కొమురయ్య, ఎస్ ఎస్ ఏ సంఘం నాయకులు రాజు నాయక్, శ్రీకాంత్, వివిధ సంఘాల నాయ కులు, పి శ్రీకాంత్, స్టాలిన్, బి అశోక్ కుమార్, లక్ష్మణ్, మోహన్, శ్రీధర్ రెడ్డి, ఎల్లయ్య, రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొడుతున్న వానలు

**లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్**
**భారీ వర్షాల దృశ్య పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించాలి**
**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, జూలై 23 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షా నికి రోడ్లన్నీ జలమయం కాకుండా ముందస్తు చ ర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఉదయం నుండి వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించి ఇళ్లలోనికి వరద నీరు రా కుండా జెసిబి ని ఏర్పాటు చేసి కచ్చ డ్రైన్ ద్వారా వర్షం నీటిని ఎప్పటి కప్పుడు తొలగిస్తున్నామని అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రజలు రాబోయే మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి,తమ ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగాతెలియజేశారు. అలాగే మెయిన్ రోడ్లలో గాని వార్డులలో గాని వరదనీరు చేరకుం డా శానిటేషన్ పట్ల పటిష్ట చర్యలు చేపట్టామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో శానిటరీ ఇ న్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ రాయుడు, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

